**Eenadu**

# గురి పెట్టు.. కొలువు పట్టు

- నవంబరు 12, 13 తేదీల్లో పరీక్ష
- 593 పోస్టులకు అనుబంధ ప్రకటన విడుదల చేసిన టీఎస్‌పీఎస్సీ
- కొత్తగా డిగ్రీ పాసైనవారు పాత పోస్టులకు అనర్హులు
- పాత దరఖాస్తుదారులు మళ్ళీ చేయనక్కర్లేదు

## భారీగా గ్రూప్-2కు తెరలేపిన సర్కారు

**మొత్తం పోస్టులు 1032**

పేజీలకు పేజీలు సుదీర్ఘ సమాధానాలు రాయాల్సిన పన్లేదు...
మౌఖిక పరీక్షల ఆందోళనా అక్కర్లేదు...
ప్రిలిమ్స్... మెయిన్స్‌లాంటి అంచెలంచెల బాధలూ లేవు...
ఉన్నదల్లా ఒకే ఒక పరీక్ష! అదీ ఆబ్జెక్టివ్ పద్ధతిలో!
ఇచ్చిన సిలబస్‌ను చక్కగా చదువుకొని... ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన వాటికి టక్కుమని టిక్కులు పెడితే చాలు. ఏదైనా డిగ్రీ అర్హతతో... మున్సిపల్ కమిషనర్లు కావొచ్చు... డిప్యూటీ తహసీల్దార్లుగా రావొచ్చు... అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ అధికారులవ్వొచ్చు... సబ్‌రిజిస్ట్రార్లుగా చేరొచ్చు... లేదంటే సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లుగా కూర్చోవచ్చు.

ఈనాడు - హైదరాబాద్

ప్రతి ఉద్యోగార్థీ ఎంతో ఆసక్తిగా ఎదురుచూసి, తమ అదృష్టం పరీక్షించుకోవాలనుకునే గ్రూప్-2 పరీక్షకు తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు తెరలేపింది. ఒకటి కాదు రెండు కాదు... పందకాదు... ఏకంగా 1032 పోస్టులు. పాత 439 పోస్టులకు అదనంగా మరో 593 పోస్టులను జతచేస్తూ మొత్తం 1032 గ్రూప్-2 కొలువులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) గురువారం అనుబంధ ప్రకటన విడుదల చేసింది. శుక్రవారం అర్ధరాత్రి (సెప్టెంబరు 2) నుంచి ఆన్‌లైన్లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తు చేసుకోవటానికి ఈనెల (సెప్టెంబరు) 23 చివరి తేదీ! దరఖాస్తుకు ముందు అభ్యర్థులు వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. నవంబరు 12, 13 తేదీల్లో పరీక్ష నిర్వహిస్తారు.

- 2015లో 439 పోస్టులకు విడుదలైన ప్రకటనకు దరఖాస్తు చేసిన అర్హులైన అభ్యర్థులు ఇప్పుడు మళ్ళీ అదనపు పోస్టులకు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. వారి పాత దరఖాస్తులనే కొత్తవాటికి కూడా పరిగణనలోకి తీసుకుంటారు.
- కొత్తగా ఈ ఏడాది (2015, డిసెంబరు 30 తర్వాత) డిగ్రీ పాసైనవారు పాత నోటిఫికేషన్ పోస్టులకు అర్హులు కారు.
- 2015 జులై 1నాటికి కనీస వయసు 18 సంవత్సరాలు (సబ్‌రిజిస్ట్రార్ గ్రేడ్-2 పోస్టుకైతే 20 ఏళ్ళు) నిండనివారు పాత నోటిఫికేషన్‌లోని పోస్టులకు (మిగతా 2లో)

**గ్రూప్-2 కింద భర్తీ చేసే 1032 పోస్టుల్లో అత్యధికంగా ఉన్నవి..**

| | |
|---|---|
| ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు | 284 |
| డిప్యూటీ తహసీల్దార్లు | 259 |
| అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు | 156 |

**దరఖాస్తుల స్వీకరణ**
నేటి (శుక్రవారం, 2వ తేదీ) అర్ధరాత్రి నుంచి

**దరఖాస్తులకు తుది గడువు**
ఈనెల 23 (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చేయాలి)

**పరీక్ష తేదీలు:** నవంబరు 12, 13

**రుసుము:** నిరుద్యోగులకు ఫీజు లేదు.

- దరఖాస్తు ప్రాసెసింగ్ ఫీజు మాత్రం అందరికీ రూ.200

# గురి పెట్టు.. కొలువు పట్టు

(మొదటి పేజీ తరువాయి)

అర్హులు కారు.

- పాత నోటిఫికేషన్ కటాఫ్ తేదీ తర్వాత గరిష్ఠ వయోపరిమితి (సాధారణ కేటగిరీకైతే 44 ఏళ్లు) దాటిన వారు కొత్త పోస్టులకు అర్హులు కారు. కేవలం పాత పోస్టులకు మాత్రమే అర్హులవుతారు. ఉదాహరణకు... 2015 జులై 1 తర్వాత 44 సంవత్సరాలు దాటిన వారు (ఎక్సైజ్ కానిస్టేబుళ్లకైతే 28 సంవత్సరాలే) తాజాగా జతచేసిన 593 పోస్టులకు అర్హులు కారు.
- పరీక్ష విధానం, సిలబస్, జోన్లవారీగా ఖాళీల వివరాలు, అర్హతలు, తదితర పూర్తివివరాలన్నిం టినీ టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉంచుతారు.

## ఇవీ కొలువులు... (పాతవి కొత్తవి కలిపి)

| పోస్టు కోడ్ | కొలువు పేరు | ఖాళీల సంఖ్య | వేతన స్కేలు(రూ.ల్లో) |
|---|---|---|---|
| 1. | మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-3 | 19 | 29,760-80,930 |
| 2. | అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ అధికారి | 156 | 28,940-78,910 |
| 3. | సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్-2 (రిజిస్ట్రేషన్) | 23 | 28,940-78,910 |
| 4. | విస్తరణాధికారి(పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) | 67 | 29760-80,930 |
| 5. | ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ | 284 | 26,600-77,030 |
| 6. | డిప్యూటీ తహసీల్దార్ | 259 | 28,940-78,910 |
| 7. | అసిస్టెంట్ రిజిస్ట్రార్ (కోఆపరేటివ్) | 62 | 29,760-80,930 |
| 8. | ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-1 (దేవాదాయశాఖ) | 11 | 28,940-78,910 |
| 9. | అసిస్టెంట్ లేబర్ అధికారి | 03 | 28,940-78,910 |
| 10. | అసిస్టెంట్ డెవలప్‌మెంట్ అధికారి హ్యాండ్లూమ్స్ | 20 | 26,600-77,030 |
| 11. | అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (సచివాలయం, జీఏడీ) | 90 | 26,600-77,030 |
| 12. | అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (సచివాలయం, ఆర్థికశాఖ) | 28 | 26,600-77,030 |
| 13. | అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (సచివాలయం, న్యాయశాఖ) | 10 | 28,600-77,030 |
| | మొత్తం పోస్టులు | 1032 | |